

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,15 జులై 2025

8 పేజీలు


## లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై

# కఠిన చర్యలు



- ఉద్యోగాల నుండి తొలగింపునకు ప్రభుత్వానికి సూచన
- రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు లాబ్ సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగింపునకు ప్రభుత్వానికి సూచిస్తున్నామని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ తెలిపారు.సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ రంగరాయ కళాశాలను సందర్శించి కళాశాలలో లాబ్ అసిస్టెంట్, టెక్నీషియన్లుతమను లైంగికంగా వేధిస్తున్నారని ఇటీవల ఫిర్యాదు చేసిన పారామెడికల్ విద్యార్థినులను కలుసుకుని వారిపట్ల జరిగిన అకృత్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు నిర్భయంగా వివరాలను తెలియజేసేందుకు, కళాశాల ఆడిటోరియం ఉప మందిరంలో ఇతరులు ఏవరినీ అనుమతిం చకుండా బాధిత విద్యార్థినిలతో చైర్ పర్సన్ ఏకాంత సమావేశం నిర్వహించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ సభ్యులతో కూడా సమావేశమై విద్యార్థినులపట్ల అనుచిత వ్యవహారాల నిరోధానికిచేపట్టవలసిన చర్యలను సూచించారు. అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆర్ఎంసి పారామెడికల్ విద్యార్థినులపై జరిగిన దురాగతాల పట్లఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేసారు. చదువుకునేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చిన పేద కుటుంబాల బాలికలు లైంగికంగా వేధింపులకు లోనై, మానసికంగా క్షోభకు గురికావడం బాధాకరమన్నారు.న్యాయం జరుగుతుందో లేదోనన్న సంశయం, ఫెయిల్‌చేస్తారేమో,ఉద్యోగంలో ఇబ్బందులు కలిస్తారామోనన్న భయాలతో ఇటువంటి వేధింపులకు గురైన విద్యార్థినులు, ఉద్యోగినులు ఫిర్యాదు చేయకుండా మౌనంగా కుమిలిపోతున్నారన్నారు. తమ పట్ల జరిగిన అకృత్యాలు మరొకరికి జరుగకూడదని ధైర్యంగా ఫిర్యాదు చేసిన ఆర్ఎంసి పారామెడికల్ విద్యార్థినులను చైర్ పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు.

కళాశాలలో పనిచేస్తున్న లాబ్ అసిస్టెంట్, ముగ్గురు లాట్ టెక్నిషియన్లు అభ్యంతర కరమైన రీతిలో తమ ఫొటోలు తీసి వన్ టైమ్ యూజ్ మోడ్‌లో మెస్సెజ్‌లుగా పంపి లైంగిక వేధింపులకు గురిచేసారని, ఇలాగే జిజిహెచ్‌కు వచ్చే మహిళా రోగుల పట్ల కూడా ఈనలుగురు వ్యవహించేవారని విద్యార్థినులు తనకు వివరించారన్నారు.దీనిపై 60మంది విద్యార్థినులు ఈనెల 8న తమ హెచ్ఓడికి కంప్లయింట్ చేసి,9వతేదీన ప్రిన్సిపాల్‌కు మెయిల్‌ద్వారా తెలియజేశారన్నారు.ఈఫిర్యాదులపై కళాశాల ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ విచారించి సమర్పించిన నివేదిక ఆధారంగా దోషులు నలుగురిని ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసారని,వీరిపై

- తరువాయి 2లో..

## సేంద్రీయ వ్యవసాయాన్ని రైతాంగం ఆచరించేలా

# కృషి చేయాలి

- అధికారులకు కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశం




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రకృతి సహజ జీవామృతాల ద్వారా సేంద్రీయ వ్యవసాయాన్ని రైతాంగంఆచరించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎరువుల లభ్యత, ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాలు ఆచరణ,ఖరీఫ్‌సాగు అంశాలపై

- తరువాయి 2లో..

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని



- మంత్రి కందుల దుర్గేష్
- సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందన్న మంత్రి దుర్గేష్
- నిడదవోలులోని కార్యాలయంలో 33 మంది బాధితులకు రూ.30,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాలు -పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 192 మందికి రూ.1.84 కోట్ల లబ్ధి చేకూర్చామన్న మంత్రి దుర్గేష్

2లో..



## ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న

# కూటమి ప్రభుత్వం

- శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి కూటమి ప్రభుత్వం తీసుకు వెళ్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు నియోజకవర్గ పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణతో కలిసి స్థానిక 12, 41 డివిజన్ పర్యటించి, ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి, ప్రజల నుండి

- తరువాయి 2లో..

# ఈనెల 15న జగ్గంపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో పాల్గొనున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ



–జగ్గంపేట యూత్, యూనిట్, క్లస్టర్, ఇన్చార్జిలు ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జగ్గంపేట టౌన్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ మంగళవారం జగ్గంపేట పట్టణంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 15వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయానికి చేరుకుంటారని. అక్కడ నుండి జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జగ్గంపేట నాయకులందరూ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, నండ్ర చిరంజీవి, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, దేగల సత్తిబాబు, వైభోగుల కొండబాబు యాదవ్, ఎండి కాజా, ముక్కు పాలు బాబు, పలివెల యేసు రాజు, రిస్ రమణ, గొర్ల వీరబాబు, వాకారెడ్డి,ఆయిల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుందని, ప్రతి ఒక్కరికి న్యాయం జరుగే విధంగా పథకాలను అమలు చేస్తున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తుమ్మల రమేష్, తుమ్మల సునీత, జొన్నాడ వెంకటరమణ, మైలపల్లి విద్యాసాగర్, తుమ్మలకొండలరావు,కడలి వెంకటలక్ష్మి, శాఖకుమారి, సానికొండ సుబ్రహ్మణ్యం, గొంగటి ఆంజనేయులు, వల్ల దుర్గాప్రసాద్, పెంకే రాధాకృష్ణ, చిందాన సూరిబాబు, గంపల లక్ష్మణరావు, నిమ్మల సత్యనారాయణ, చింతపల్లి బుజ్జి, నురుకుర్తి రామలక్ష్మి,నల్లి ఆదిలక్ష్మి, కేశవరపు శివ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద దళితులు ధర్నా

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రెండు దశాబ్దాలుగా దళిత మహిళలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించండంటూ అంటూ సోమవారం ఏలేశ్వరం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామ దళితులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు మాట్లాడుతూ 2005 వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు ఇప్పటి వరకు పాస్ పుస్తకాలు ఇవ్వని కారణంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు. 56 మంది దళిత మహిళలను లబ్ధిదారులుగా చేసి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 40 ఎకరాల సాగు భూమిని ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు పాస్ పుస్తకాలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు.

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ సంజీవని

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి సంజీవని లాంటిదని, తద్వారా పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం నిడదవోలులోని పార్టీ కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో సతమతమవుతున్న 30 మంది బాధిత లబ్ధిదారులకు రూ.22,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరో ముగ్గురికి రూ.8 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాలను స్వయంగా పంపిణీ చేశారు. మొత్తంగా 33 మంది బాధితులకు రూ.30,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలు పంపిణీ చేశారు.ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గం లో 192 మందికి రూ.1.84కోట్లలబ్ది చేకూర్చామని ఈ సందర్భం గా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షంవ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయురారోగ్యాలతో చల్లగాఉండాలనిలబ్ధిదారులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిరుపేదలు ఎవరైనా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే వారికి ఆర్థికంగా ఇబ్బంది కలుగకుండా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.అనారోగానికి గురై వైద్యం చేయించే స్తోమత లేని ఎంతోమంది పేదలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొంది ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు.

పేదల సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదని స్పష్టంచేశారు.చెక్కులు అందుకున్న వారిలో నిడదవోలు పట్టణం, తీరుగూడెం, పందలపర్రు, విజ్జేశ్వరం, డి.ముప్పవరం, గోపవరం, ఉనకరమిల్లి , ఉండ్రాజవరం, కాల్దారి, చివటం, వద్దూరు, పాలంగి, మోర్త, వెంకట్రాయపురం, ముక్కామల, కానూరు, కాపవరం, ఉసులుమర్రు, ఖండవల్లి, అన్నవరప్పాడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులున్నారు.


# నిబంధనలు పాటించకపోతే చర్యలు

– మత్తు పదార్థాలకు దూరంగా విద్యార్థులు ఉండాలి

– సీఐ విద్యాసాగర్

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ విద్యాసాగర్ అన్నారు. ఆయన సోమవారం వాడపల్లిలో ఆటో డ్రైవర్లుకు నిబంధనలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డైవరు డ్రెస్ కోడ్ పాటించటంతో పాటు పరిమితికి లోబడి ప్రయాణికులను ఎక్కించుకుని సురక్షితంగా గమ్యాలకు చేరవేయాలి అన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే అపరాధ రుసుములు విధించడంతోపాటు కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మందు తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టుపడితే



కేసులు నమోదు చేస్తామన్నారు.

అంకంపాలెం గ్రామంలో గల హైస్కూల్ నందు ఉమెన్ మరియు గర్ల్ సేఫ్టీ గురించి మరియు సైబర్ క్రైమ్ గురించి మరియు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి

పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రిమాండ్‌లో ఉంచడం జరిగిందని తెలిపారు. బాధిత విద్యార్థినులలో మైనర్లు కూడా ఉన్నందున దోషులపై ఫోక్స్ చట్టం క్రింద కేసులు నమోదు చేసారన్నారు. దోషులు తాము రిగ్యులర్ ఉద్యోగులమని, తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో ఇటువంటి అకృత్యాలకు పాల్పడ్డారని,ఇటువంటి వారందరికీ గట్టిహెచ్చరికగా దోషులు నలుగురిని ఉద్యోగాల నుండి తొలిగించాలని మహిళా కమీషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుందని తెలిపారు.

ధైర్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థి నులను మిగిలిన కళాశాల సిబ్బంది ఎవరైనా టార్గెట్ చేసే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి ఉంటుందని స్పష్టం చేసారు. మహిళల రక్షణకు కళాశాలలు, కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీల గురించి విద్యార్థినులకు, ఉద్యోగినులకు అవగాహన కల్పించి వారిలో నిండు భరోసా కల్పించాలని చైర్ పర్సన్ ప్రిన్సిపాళ్లను, కార్యాలయాధి పతులను కోరారు. తమ పట్ల జరిగే లైంగిక అకృత్యాలను ఎదిరించే ధైర్యాన్ని ఆడపిల్లలలో తల్లిదండ్రులుపెంపొందించాలనిఆమె కోరారు. అనంతరం మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డా.శైలజ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని సఖీ వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించి సమస్యలు, నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలను ఆదుకుని, రక్షణ, ఆశ్రయం, సాధికారత కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలోనిక్లినికల్ లాబొరేటరీని, మెటర్నిటీ వార్డులను ఆమె సందర్శించి మహిళల అందుతున్న ప్రసూతి పూర్వ, అనంతర సేవలను పరిశీలించి వార్డులోని మహిళలతో అవి అందుతున్న తీరునుమహిళా కమీషన్ చైర్ పర్సన్ పరిశీలించారు.ఈ పర్యటనలలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్, ఆర్ఎంసి ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్, పిడి-ఐసిడిఎస్ సిహెచ్.ఎస్.కె.దుర్గాదేవి ,జిజిహెచ్‌సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్య కుమారి, ఏఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయాన్ని రైతాంగం ఆచరించేలా కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవ వైవిధ్యం, ఆరోగ్యకరమైన నేల, సూక్ష్మజీవులను నిర్వహించ దానికి ప్రాధాన్య తనిచ్చే పర్యావరణ అనుకూలమైన, జీవ ఆధారిత వ్యవసాయ పద్ధతిని ఆచరించడం ద్వారా ప్రజలకు సేంద్రియ ఆహార ఉత్పత్తులు లభ్యత పెరగడంతోపాటుగా మానవుల జీవన ప్రమాణం మెరుగవుతుందన్నారు.

ప్రధానంగా స్థానికంగా లభించే ముడి వనరులను వినియోగించడం ద్వారా హానికరమైన రసాయన ఎరువులు, వాడకం తగ్గడంతోపాటుగా పురుగు మందులు వాడకం కూడా తగ్గుతుందన్నారు. తద్వారా నేల సంరక్షణ సంరక్షణ భూసారం మెరుగవుతూ భూములు చౌడు బారకుండా నేల ఆరోగ్యాన్ని ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. అటు ప్రజానీకానికి ఇటు భూమికి పరస్పర ప్రయోజనం కోసం మరియు వ్యవసాయాన్ని పశుపోషణతో అనుసంధానించడానికి,పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. పంటలకు పోషకాలను అందించి సేంద్రీయ పదార్థాలు జీవ ఎరువులతో రసాయనాలు లేకుండా తెగుళ్ళు, కలుపు మొక్కలను నియంత్రించడానికి సహజ ప్రకృతి సేంద్రియ పద్ధతులు ఉపయోగపడతాయన్నారు.నేల, నీరు, పర్యావరణాన్ని కాలుష్యం నుండి కాపాడుతూ, నేల సజీవంగా ఉండేలా రక్షణ కల్పించి స్థిరమైన దిగుబడిని సాధించే లక్ష్యంగా ప్రకృతి సేంద్రియ సాగును అన్ని విధాలా ప్రోత్స హించాలన్నారు. సాగు ఖర్చులను గణనీయంగా ఖరీదైన రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ రైతు ఆదాయాన్ని పెంచుతుందన్నారు.

జీవామృతం, పంచగవ్య వర్మీ కంపోస్ట్ వాడకాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. డ్రోన్ సాంకేతికత ఆధారిత వ్యవసాయ విధానాలపై కూడా రైతులకు అవగాహన పెంచి ఆచరింప చేస్తే వ్యవసాయ ఖర్చులు తగ్గించేలా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులను కొరత లేకుండా సరఫరా చేయాలని, ఎక్కడా కూడా అధిక ధరలకు అమ్మకుండా నియంత్రణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జిల్లా మార్కెటింగ్ అధికారిణి కే.విశాలాక్షి, మార్క్ ఫెడ్, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే అమలు చేయాలి



**- వైద్య ఆరోగ్య శాఖామంత్రికి 'జాప్' డిమాండ్**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ద్వారా వినతిపత్రం సమర్పించిన 'జాప్' సభ్యులు**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : గత కొంతకాలంగా నిలిచిపోయిన వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే పునరుద్ధరించాలని జర్నలిస్ట్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను జాప్ బృందం కలిసింది. ఆయన ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల వైద్య సేవలకు సంబంధించిన సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎస్ఎం కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీలో అందుబాటులో లేని పలు వైద్య సేవలు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం (డబ్ల్యూ.జె.హెచ్.ఎస్.) ద్వారా అమలవుతున్నాయని తెలిపారు. అయితే ఆన్లైన్లో జర్నలిస్టుల హెల్త్ స్కీం యాక్టివేషన్‌లో ఉన్నట్లు చూపుతున్నా ప్రాసెస్‌లో మాత్రం అది జరగడం లేదన్నారు. ఆపరేషన్ చేయించుకునేవారికి అసలు ఫైలింగ్ జరగని పరిస్థితి ఉందన్నారు. ఈ స్కీం అమలుకు అయ్యే సొమ్ములో ప్రభుత్వ వాటాతో పాటు, జర్నలిస్టుల వాటా కూడా ప్రతి ఏడాది ఉంటుందన్నారు.

జిల్లా ఆధ్యక్షులు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ చాలా కాలంగా ఈ పథకం అమలు కాకపోటంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారని తెలిపారు. జర్నలిస్టులు ప్యానెల్ అసుపత్రులను సంప్రదిస్తే చర్చల దశలోనే ఉందని చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయితే జర్నలిస్టుల స్కీం అమలులోకి వచ్చే వరకూ జర్నలిస్టుల వైద్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆయన జిల్ల వైద్యాధికారికి తగిన గిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజు, ప్రకాష్, రమేష్, పితాని రాము, గీసాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ గోళ్ళమూడి మృతి





**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ నగర 49వ వార్డు మాజీ సిపిఎం కార్పొరేటర్ గోళ్ళమూడి నాగేశ్వరరావు (84) సోమవారం స్థానిక విద్యుత్ నగర్ లోమరణించారు. 1941 జూలై 1న జన్మించిన గోళ్ళమూడి విద్యార్థి దశ నుంచి అభ్యుదయ భావాలను కలిగి ఉన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి యుటి ఎఫ్ ఉద్యమ నేతగా ఉపాధ్యాయులకు సేవలందించారు. హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఆయన పనిచేసి 15 ఏళ్ల క్రితం ఇంద్రపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవీ విరమణ చేశారు. అనంతరం సిపిఎం తరపున నగరంలోని 49వ వార్డు నుండి సిపిఎం తరపున గెలుపొంది ప్రజలకు సేవలు అందించారు. ఆ తర్వాత జనవిజ్ఞాన వేదికకు విశేష సేవలు అందించారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల వారు వారి ఇంటికి చేరుకొని వారి కుమారుడు, వ్యాపారవేత్త అజయ్ కుమార్‌కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలి

**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన ఆలకించి, వారి అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్ లైన్ లో దరసదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 642 అర్జీలు అందగా వాటన్నిటినీ ఆర్ఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని జేసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకె అనుబంధ కళాశాలల్లో ఏపిఎస్‌సిహెచ్ఇ ఆదేశాల మేరకు తనిఖీలు

**కాకినాడ,మేజర్‌న్యూస్** : జెఎన్‌టియు కాకినాడ విశ్వవిద్యాలయం పరిధిలో అనుబంధ కళాశాలల్లో ఏపిఎస్‌సిహెచ్ఇ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందని, కమిటి సిఫారసు మేరకు 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను ఇంజనీరింగ్‌లో సుమారుగా 62,000 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉందని ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరానికి 106 ఇంజనీరింగ్ కళాశాలలకు తనిఖీలు జరిగాయి. ఫార్మశీలో 34 కళాశాలలకు గాను సుమారుగా 3,950 సీట్లు, ఎంబిఏ, ఎంసిఏ 9 కళాశాలలకు గాను 16,068 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉందని తెలిపారు. వెబ్ ఆప్షన్ నమోదు కొరకు ఈ జూలై నెల 18వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు.

# పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెల 15 నుండి 23 వరకు నిర్వహించనున్న పీఎల్, జేఎల్, డీఎల్ పోస్టుల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఆర్వో జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై డీఆర్వో వెంకటరావు..ఏపీపీఎస్సీ, రెవెన్యూ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యం, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో జిల్లాలో పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు పరీక్షలు ఈనెల 15 వ తేదీ నుండి 23వ తేదీ వరకు (19వ తేదీ మినహా) ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుంచి 5:00 గంటల వరకు రెండు సెషన్లలో జరగనున్నాయన్నారు. కాకినాడ ఎస్.అచ్చుతాపురం ఐయాన్ డిజిటల్ జోన్, రాయుడుపాలెంలోని సాఫ్ట్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఉదయం పూట జరిగే పరీక్షకు 9 గంటల వరకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2గంటల వరకు మాత్రమే అభ్యర్థులన పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని డీఆర్వో వెంకటరావు స్పష్టం చేశారు. ఈ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పటిష్టంగా అమలయ్యేలా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ టీంను ఏర్పాటు చేయాలని వైద్యానికి శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు మొబైల్ ఫోన్ ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రాల రూట్ లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు.సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు టి.వెంకటరమణ, ఎస్.ప్రతాప్, జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసు, కాకినాడ ఆర్డీవో కార్యాలయం ఏవో చైనులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ రూ.లక్ష విరాళం

**- జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందజేసిన అసోసియేషన్ సభ్యులు**



**కాకినాడ, మేజర్ న్యూస్** : మూడు రోజుల క్రితం జరిగిన అన్ని ఉద్యోగ సంఘాల మరియు ఎన్జీవో సంఘాలు ప్రతినిధులతో కాకినాడ జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి, సదరు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆగస్టు నెలలో ప్రతిష్టాత్మకంగా జరపనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ మరియు జూనియర్ మహిళల హాకీ టోర్నమెంట్‌లను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో నిర్వహించుటకు నిర్ణయించినందున వాటి నిర్వహణకు సంబంధించి అన్ని సంఘాలు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపు మేరకు ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాశాఖ, కాకినాడనుండి ఒక లక్ష రూపాయలు విరాళంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గుద్దటి రామ్ మోహన్‌రావు, పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ చేతులు మీదుగా జిల్లా జాయింట్ కలెక్టర్‌కి చెక్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరెళ్ళ చంద్రరావు, సంయుక్త కార్యదర్శి శశి కుమార్ పాల్గొన్నారు.

# కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు



-మురారి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు విరుజిల్లుతున్నాయని, వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం గండేపల్లి మండలం మురారి గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగించడం జరుగుతుందని, కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జాస్తి వసంత్ మాట్లాడుతూ ఎన్ని ఏళ్లగా మురారి ప్రజలు ఎదురుచూస్తున్న గుబ్బలమ్మ గుడి నుండి హైస్కూల్ వెళ్లే రోడ్డుకు కోటి యాభై లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు డ్రైన్ నిర్మించి మురారి ప్రజలకు కళ్ళల్లోనూ, హై స్కూల్ విద్యార్థుల లోను వెలుగులు నింపిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని వసంత్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, మురారి సొసైటీ చైర్మన్ చావా తమ్మన్న చౌదరి, తాళ్లూరు సర్పంచ్ శీలాముతుల వీరబాబు, గద్దె అబ్బన్న, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లి, చంద్రాల పెద్ద వెంకన్న, ముమ్మాన సుబ్బారావు, వాలిన భూసియా , కుక్కల ఆనందబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పిజి ఆర్ఎస్‌లో 238 అర్జీలు



-కలెక్టర్ పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 238 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వర పరిష్కారం చూపే విధానంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో ప్రజలకి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి మీ మీ ప్రభుత్వ శాఖల పనితీరు పై ప్రతికూల స్పందన వొచ్చే వాటి పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, ప్రజలతో నేరుగా మాట్లాడాలని పేర్కొన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి పై ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా అధికారుల, ప్రభుత్వ ఉద్యోగులు పని తీరు ఉండాలన్నారు. సోమవారం జిల్లా స్థాయి పిజి ఆర్ఎస్ లో రెవెన్యూ 95 , పంచాయతీ రాజ్ 37 , పోలీస్ 28, పాఠశాల విద్యా 27 , విద్యుత్ 13 ఇతర శాఖలు 38 వొచ్చినట్లు తెలిపారు.

# మీడియేషన్ ఫర్ నేషన్ అనే అంశంపై 1 కె వాక్ మరియు బైక్ ర్యాలీ




**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** సుప్రీమ్ కోర్ట్ మరియు హైకోర్ట్ వారి ఆదేశానుసారం "మీడియేషన్ ఫర్ నేషన్" అనే అంశం పై ఒక వారం పాటు అనగా 10.07.2025 నుండి 16.07.2025 వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు అనగా 14.07.2025 (సోమవారం) ఉదయం 9 గంటలకు పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి.చంద్రమౌళీశ్వరి మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎల్.దేవి రత్నకుమారి మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వన్ కే వాక్ మరియు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పెద్దాపురం కోర్ట్ కాంపౌండ్ నుండి మునిసిపల్ ఆఫీస్, దర్గా సెంటర్ మరియు మెయిన్ రోడ్ మీదుగా జరిగింది. అనంతరం పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి.చంద్రమౌళీశ్వరి మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎల్.దేవి రత్నకుమారి మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజలు మధ్యవర్తిత్వం పై అవగాహన కలిగి ఉండాలని కోర్ట్ లోని పెండింగ్ లో ఉన్న కేసులను ఈ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని తెలియజేసారు. ఈ యొక్క మధ్యవర్తిత్వం లోకి అన్ని సివిల్ కేసులు మరియు క్రిమినల్ కేసులలోని రాజీ చేసుకోదగ్గ కేసులు వస్తాయని తెలియజేసారు. ఈ మధ్యవర్తిత్వం మూలంగా కక్షిదారుల యొక్క సమయం మరియు ఖర్చు ఆదా అవుతాయని మరియు ఇందున గోప్యత ఉంటుందని ఈ మధ్యవర్తిత్వం పూర్తిగా ఇరువర్గాలకు అనుకూలమైనదని అంతేకాకుండా మధ్యవర్తిత్వం అంటే ఇద్దరి గెలుపని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు ఇతర బార్ అసోసియేషన్ సభ్యులు, మధ్యవర్తిత్వం లాయర్స్, కోర్ట్ సిబ్బంది మరియు పెద్దాపురం సిఐ విజయశంకర్, ఎస్.ఐ. మౌనిక, మండల న్యాయసేవాధికార సంఘం నందు గల పానెల్ లాయర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం నార్కెడి మిల్లి పాలెంకు చెందిన బొక్క వెంకన్నబాబు, లోహిత దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 1,01,116 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరింటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# కొత్త ఎర్రవరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కొత్త ఎర్రవరం గ్రామ సచివాలయంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు బస్వా ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్వా ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి సభ్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, శరీర అవయవాలలో అన్నింటికంటే కన్ను సున్నితమైన దానిని భద్రంగా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ నేత్ర ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం వివేకానంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ 200 మందికి ఉచిత కంటి వైద్యం పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 20 మందిని ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైరాల కనకారావు, తోట వెంకటేశులు, జనసేన నాయకులు ఆకుల నాని, గ్రామ ఇన్చార్జ్ సారా శ్రీను, వివేకానంద సేవా సమితి సెక్రెటరీ కడలి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ కుమారి, ట్రెజరర్ అడపా శివప్రసాద్, మహిళా అధ్యక్షురాలు అడగపు అమ్మాజీ, సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రెటరీ వర్మ, తదితర నేత్ర వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

-ప్రిన్సిపల్ శ్రీనివాస్



**రాజావొమ్మంగి, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి డ్రగ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్ల స్నేహితులకు, పరిసర ప్రాంత ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు వివరించవచ్చు అన్నారు.

గంజాయి, గుట్కా, ఖైని వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి అన్నారు. తగిన మోతాదులో తీసుకుంటే మెడిసిన్ అని మోతాదు మించితే డ్రగ్స్ అనడం జరుగుతుందన్నారు. పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేకంగా మ్యాజిక్ షో ప్రదర్శించిన కళా జాత వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 94 వినతిపత్రాలు రావడం జరిగిందని తెలిపారు. సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను పిఓ ఆదేశించారు. రంపచోడవరం మండలం ఆకూరు నుండి దేవీపట్నం మండలం మామిడి వలస గ్రామం వరకు ఐదు కిలోమీటర్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని తున్నూర్ సర్పంచ్ సాధల విజయభాస్కర్ రెడ్డి, సంకురు పోసిరావు కోరారు. దేవీపట్నం మండలం మద్దిరాతిగూడెం నుండి నేరేడు వలస గ్రామం వరకు ఏడు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని కొండ్ల బొజ్జిరెడ్డి, సాధల శ్రీనివాసరెడ్డి వినతిపత్రం సమర్పించారు. మారేడుమిల్లి మండలం డివి కోట గ్రామంలోని సర్వేనెంబర్ 55/3,55/1 గల సుమారు ఐదు ఎకరాలకు భూ సమస్య పరిష్కరించాలని వెలుగూరి నరసింహరెడ్డి దరఖాస్తు సమర్పించారు. తనకు ఒక కాలు లేదని వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని గంగవరం మండలం ఏటిపల్లి గ్రామానికి చెందిన బోర్ర ముసలయ్య దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ముసురుమిల్లి గ్రామం నుండి వయా పాముగండి మీదుగా పెద్దబారంగి వరకు సుమారు 15 కిలోమీటర్లకు రోడ్డు మరమ్మతులు చేయించాలని కూసు లచ్చన్న దొర వినతిపత్రం అందజేశారు. తనకు ఎటువంటి ఉద్యోగం లేదని భార్య బిడ్డలను పోషించుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నానని, ట్రైకర్ ద్వారా వాహన లోన్ మంజూరు చేయాలని అడ్డతీగల మండలం కినపర్తి గ్రామానికి చెందిన మాసవరపు శ్రీను దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి నుండి వై.రామవరం మండలం చింతలపూడి గ్రామం వరకు సుమారు 16 కిలోమీటర్లు రోడ్డు మరమ్మతులు చేయించాలని చింతలపూడి సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, పల్లాల మంగిరెడ్డి, కత్తుల ఆది రెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 15న జయతీర్థ ఆరాధన



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో 15వ తేదీ మంగళవారం నాడు ఉత్తరాది మఠ పూర్వ యతివరేణులు జయతీర్థ స్వామీజీ ఆరాధన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు తెలిపారు. ఉదయం చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ జయతీర్థ మృతిక బృందావనానికి మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకము మరియు పుష్పాలంకరణ జరుగుతుందన్నారు. సేవాకర్తల గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

అనంతరం 11 గంటలకు రామారావుపేటలో ఉన్న మధ్వ సభ భవన ప్రాంగణంలో మధ్వ పురోహితులు యాతగిరి పరశురామాచార్ ఆధ్వర్యంలో ఆరాధన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం అలంకార బ్రాహ్మణ పూజా కార్యక్రమంలో భాగంగా నూతన వస్త్రాలను సమర్పణ ఉంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఐటీడీఏ వద్ద జరిగే ధర్నాకు తునికాకు కార్మికులు తరలిరండి

- ఏప్రిల్ మే నెలల్లో తునికాకు సేకరిస్తే నేటికీ డబ్బులు ఇవ్వని వైనం
- పేమెంట్స్ వెంటనే చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా
- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపు




**చింతూరు, మేజర్ న్యూస్** : ఏప్రిల్ మే నెలలో తునికాకు సేకరించిన కార్మికులకు నేటికీ డబ్బులు ఇవ్వకపోవడం దుర్మార్గం అని తక్షణమే కష్టపడ్డ కార్మికులకు డబ్బులు చెల్లించాలని చింతూరు ఐటీడీఏ ముందు బుధవారం నాడు జరిగే ధర్నాకు తునికాకు కార్మికులందరూ తరలిరావాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ కోరింది. సోమవారం చింతూరులో జరిగిన ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎర్రని ఎండలో పాము,తేలు అనకుండా తునికాకు కార్మికులు తమ పొట్టకూటి కోసం ఆకు సేకరించి ఇస్తే నేటికీ వారికి డబ్బులు చెల్లించకపోవడం అంటే అన్యాయం కాకపోతే ఏమిటని ప్రశ్నించారు. తునికాకు కార్మికులకు డబ్బులు ఇవ్వకుండా వారిపట్ల ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం దేనికని, మంచి ప్రభుత్వం అంటే కార్మికుల కష్టానికి డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడమా అని ఆయన అన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆదివాసి గిరిజన సంఘం చూస్తూ ఊరుకోదని, అందుకే బుధవారం చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్మికులందరూ ఐక్యంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాక అర్జున్ దొర, దిలీప్, పూనెం. ప్రదీప్ కుమార్, కారం నాగేష్ మొట్టం రాజయ్య, బాబు బొర్రయ్య, ఇర్ప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ ఆర్థిక సహాయం



**అమలాపురం, మేజర్ న్యూస్** : జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామానికి చెందిన కుంచె శాంతమ్మ మరియు వాసంశెట్టి పెద్ది రాజు కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) మరియు అమలాపురం ఎమ్మార్వో పి.అశోక్ ప్రసాద్ చేతుల మీదుగా వంట సామాగ్రి, టార్పాలిన్, రగ్గు, బియ్యం, కూరగాయలు, బట్టలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జాయింట్ ట్రెజరర్ జల్లి సుజాత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బీ.వీ.హనుమంత రావు, ఓ.బాలరాజు, పట్నాల రమణ, శేఖర్, బి.శివరాం, గ్రామ సర్పంచ్ నక్క అరుణకుమారి శేఖర్, వీఆర్వో భాస్కర బాలాజీ మరియు గ్రామ పెద్దలు బి.నరసింహారావు, చల్లంగి శ్రీనివాస్, భాస్కరరావు వీరంశెట్టి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## వేమవరప్పాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



**అమలాపురం,మేజర్‌న్యూస్** : మండలంలో వేమవరప్పాడు గ్రామంలో సోమవారం నాడు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఏడాది కూటమి పాలనలో విజయాలను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, మాజీ జడ్పీటీసీ అధికారి జయ వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్ముబత్తుల ప్రసాదరావు, ఉపాధ్యక్షులు ఇళ్ల సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి నక్కా తులసి అంబేద్కర్, గుత్తాల శ్రీను, పోలమూరి వెంకటరమణ ఈతకోట నాగేశ్వరరావు, నూరుకుర్తి అబ్బాస్, విప్పర్తి రమణ, గొల్లపల్లి రాజేష్, పెండెం శ్రీను, కేతా శ్రీను, పరమట చందు, గన్నవరపు శ్రీను, ఏడుకొండలు, మట్టపర్తి రాజు, యాల్లమెల్లి గిరి, కట్టా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించినఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు

**– ఈవారం అన్నా క్యాంటీన్ దాత**
**కీర్తిశేషులు స్వర్గీయ కొత్త నారాయణమూర్తి దమయంతి దంపతులు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి దమయంతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్‌ను కొత్తకొండ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పల రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు కూడా మొదలుపెట్టామని తొందర్లోనే అన్నా క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కొత్త యశ్వంత్, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, ఎస్ చంద్రశేఖర్, తటవర్తి సత్యనారాయణ, బోండా నూకబాబు, మానేపల్లి బంగార్రాజు, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్, వి రాధాకృష్ణ రావు, కొత్త నాగ పండు, కొత్త వీర్రాజు, కొత్త కుమార్, కొత్త నాగ వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, కొత్త ప్రసాద్, వి శ్రీరామ్ మూర్తి, కంచర్ల బాబు, వి నాగసత్య, కే నాగేశ్వరరావు, ఏ శివప్రసాద్, వి అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**– కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మీ కోసం కార్యక్రమంలో డివి జన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యి అర్జీదా రుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాలయంలో నిర్వహించిన "పిజిఆర్ఎస్–మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా రాణి సుస్మిత మాట్లాడుతూ 17 మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలు వచ్చాయని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభుత్వశాఖలకు సంబంధించి జిల్లా అధికారి, డివిజన్ అధి కారులతో సమావేశం నిర్వహించి అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, వారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# సన్నేటి కుటుంబ సభ్యులకు పరామర్శ

**– పాల్గొన్న భజన సంఘ అధ్యక్ష, కార్యదర్శ, సంఘ సభ్యులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సెక్రటరీ గడపా శివబాబు సంఘంలోని శ్రీ శివదుర్గ భజన సమాజానికి చెందిన డోలక్ వాయిద్యకారుడు, గాయకుడు గా ఎంతో పేరుగాంచిన సన్నేటి సత్య గంగాచలం (గంగ) ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. ఈ సందర్భంగా సోమవారం విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, కవిశేఖర్ నీలం శ్రీను, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరి, మావిరెడ్డి నెహ్రూ, బండారు మంగబాబుల ఆధ్వర్యంలో సన్నేటి సత్య గంగాచలం (గంగ) కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి భజన సంఘం నుంచి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భజన కళాకారులు పాల్గొన్నారు.

## అశోక్ గజపతి రాజుకి గవర్నర్ పదవి రావడం పట్ల అరకు పార్లమెంటరీ పార్టీ ఎడవల్లి భాస్కర్ హర్షం




**కూనవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి నాలుగు దశాబ్దాలుగా సేవలందించి నీతి నియమాలతో కూడిన విలువల కలిగిన మనిషి అశోక్ గజపతి రాజు అని ఎడవల్లి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రిగా కేంద్ర మంత్రిగా అశోకగతిపతి రాజు సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నటికీ గుర్తించేలాగా వ్యవహరించారని ఆయన తెలిపారు. రాజుకి గోవా గవర్నర్ నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## "పి జి ఆర్ ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**– 1100 కాల్ సెంటర్ నెంబర్ కు ఫిర్యాదులు అర్జీలు తెలపండి**
**– డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీఓ తరపున డివిజన్ స్థాయి అధికారులతో కలసి డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పిజిఆర్ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 12 అర్జీలను స్వీకరిం చడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

## మల్లేశ్వరంలో అక్రమ ఇసుక గుట్టలు సీజ్ చేసిన మైనింగ్ అధికారులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో జులై 14వ తేదీ సోమవారం జిల్లా మైనింగ్ అధికారులు మెరుపు దాడి చేసి అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. వివరాలలోకి వెళ్తే జూన్ 14వ తేదీ సోమవారం రాజమహేంద్రవరంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో మల్లేశ్వరం గ్రామానికి చెందిన కొద్దిమంది వ్యక్తుల ఫిర్యాదు మేరకు జిల్లా మైనింగ్ అధికారులు పోలీసులతో రెవెన్యూ అధికారులతో కలిసి మెరుపు దాడి చేసి 700 టన్నుల ఆక్రమ ఇసుక గుట్టలను సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. ఇసుక అక్రమంగా నిలువ చేసిన మేడిచర్ల భాస్కర శివపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

# ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో చేనేత ప్రదర్శన

**– కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రంగ హస్తకళల అభివృద్ధి సంస్థ "ఆప్కో" ఆధ్వర్యంలో ప్రతి సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక వస్త్రాల స్టాల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , చేనేత పరిశ్రమను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రజలకు 30 శాతం రిబేట్ పై ఆప్కో చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం వారు నేసిన వస్త్రాలను వినియోగించటం ద్వారా వారికి మెరుగైన జీవనోపాధి కల్పించవచ్చని ,, ప్రతి ఒక్కరూ వారంలో ఒక్కరోజు చేనేత వస్త్రాలను ధరించాలని పేర్కొన్నారు. ప్రతి శనివారం ప్రభుత్వ ఉద్యోగులు ఆప్కో చేనేత వస్త్రాలు ధరించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే జిల్లా ప్రజలు చేనేతను ప్రోత్సహిస్తూ ఆప్కో వస్త్రాల కొనుగోలును ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మన భారతీయ సాంస్కృతిక చిహ్నాలుగా చేనేత వస్త్రాలు విశిష్టమైన గుర్తింపు కలిగి ఉన్నట్లు తెలిపారు. మన్నికకి , నాణ్యత ప్రమాణాలు విషయంలో చేనేత వస్త్రాలు తనదైన గుర్తింపు కలిగివున్నట్లు తెలియ చేశారు.

# అర్జీదారుని సంతృప్తి ధ్యేయంగా పరిష్కార మార్గాలు చూపాలి





## - డిఆర్ఓ రాజకుమారి

**అమలాపురం, మేజర్ న్యూస్ :** అర్జీదారుల సమస్యల పట్ల స్పందించే తీరు క్రియాత్మకంగా ఉంటూ అర్జీదారుని సంతృప్తి ధ్యేయంగా పరిష్కార మార్గాలు చూపాలని డిఆర్ఓ బి.ఎల్.ఎన్.రాజకుమారి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కారం వేదిక (పి.జి.ఆర్.ఎస్.)లో అర్జీదారుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారితో పాటు ఇతర అధికారులు వినతులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో విచారిస్తూ సంతృప్తి చెందే విధంగా పరిష్కారమార్గాలు ఉండాలని సూచించారు. ఆశా వర్కులకు సంబంధించిన పోస్టులకు పిజిఆర్ఎస్ నందు స్వీకరించబడవని, ఆయా దరఖాస్తులను జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలో వారి నైపుణ్య అర్హతలను పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గ్రహించి తమ యొక్క పూర్తి బయోడేటాను డిఎంహెచ్వో కార్యాలయంలో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పీజీఆర్ఎస్‌లో భాగంగా మొత్తంగా 265 వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలు, తల్లికి వందనం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖకు చెందినవి ఎక్కువగా ఉన్నాయన్నారు. వివిధ పథకాలు లబ్ధిని పొందేందుకు అవసరమైన ఆన్లైన్ లేదా కేవైసీ సమస్యలపై దృష్టి సారించి పథకాల లబ్దిని సకాలంలో పొందే దిశగా అధికారులు చొరవ చోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్వామా పిడి ఎస్.మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.కృష్ణమూర్తి, డిఎల్‌డివో వేణుగోపాలరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

# పెద్దాపురం మండల ఇఓ & పిఆర్‌డిగా జి.వి.శేఖర్‌రెడ్డి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, ఇఓ & పిఆర్‌డి గా జి.వి.శేఖర్‌రెడ్డి విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ శ్రీలలితను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈయన సామర్లకోట మండలం వి.కె.రాయపురం పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పెద్దాపురం మండల ఇఓ & పిఆర్‌డిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను మండల పరిషత్ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, రాజు, రోజా, సుధాకర్, మండలంలోని పలువురు పంచాయతీ సెక్రటరీలు ఆయనను అభినందించి నవారిలో ఉన్నారు. ఈయన గతంలో కాజులూరు,తాళ్ళరేవు, పెదపూడి, సామర్ల కోట, కాకినాడ రూరల్ మండలాలలో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహించారు.

# ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది

## - గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర గనులు మరియు భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పర్యటనకు రాష్ట్ర భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వచ్చారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. చెయ్యేరు గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని మంత్రి రవీంద్ర పరిశీలించి, మహిళలతో మాట్లాడారు.

సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలుకు తాము కుట్టిన దుస్తులను ఆన్లైన్ ద్వారానే గాక ప్రభుత్వపరంగా అమ్మకాలు సాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ఎల్లవేళలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, గుత్తుల సాయి, నడింపల్లి సుబ్బరాజు, సర్పంచ్ చెల్లి సురేష్, చవటపల్లి నాగు, గ్రంది నానాజీ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విలీన మండలాల్లో పర్యటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు శాంతకుమారి



**చింతూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.శాంతకుమారి నాలుగు మండలాలలో సోమవారం పర్యటన విజయవంతం అయినది. భారతీయ జనతా పార్టీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు మట్టం శాంతకుమారి, పార్టీ జిల్లా నాయకులు చొల్ల బుజ్జి రెడ్డి (రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏపీ), ఉయిక బుల్లి కొండలు దొర, డివిజన్ అధ్యక్షులు కారం రామన్న దొర (ఢిల్లీ బాబు), స్థానిక బిజెపి నాలుగు మండలాల నాయకులను కలుస్తూ వి.ఆర్. పురం, కూనవరం, ఎటపాక, మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా చింతూరులో బిజెపి ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మట్టం శాంతకుమారి మాట్లాడుతూ బిజెపి (ఎన్డీఏ) ప్రభుత్వం వీడిన మండలాలు, గ్రామాలకు పోలవరం ప్యాకేజీ ఇస్తుందని, స్పెషల్ డిఎస్సీని నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు విద్యాభివృద్ధిని పెంచిందన్నారు. ఏజెన్సీలో జాతీయ రహదారులు, మంచినీరు, వైద్య ఆరోగ్య రంగాల వారికి అభివృద్ధి నిధులు పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిందూర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది అన్నారు. భారతదేశ ఖ్యాతిని, రక్షణ రంగంలో గొప్పతనాన్ని చాటిందన్నారు. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలను విమర్శించేవారు నిజానికి భారత ప్రజల అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి మాత్రమే దేశ ఐక్యతను అభివృద్ధిని జాతి ఐక్యతను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు, పాయం. వెంకయ్య, మండల పార్టీ అధ్యక్షులు డి.వి.ఎస్. రమణారెడ్డి, మండల సీనియర్ నాయకులు కట్టం ముత్తయ్య, మూట. మల్లేష్, శ్యామల లక్ష్మణరావు, ఎం.శ్రీను, మీడియా ప్రసాదు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

## - సిపిఎం ప్రచార జాత కరపత్రం ఆవిష్కరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపుదలను వ్యతిరేకించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచార కార్యక్రమం కరపత్రాన్ని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు, సోమవారం యాసలపు సూర్యారావు భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అనుమతి లేకుండా ప్రభుత్వ అండతో స్మార్ట్ మీటర్లు మార్చడానికి సిబ్బంది ప్రయత్నిస్తున్నారని, దీనిని ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు కరెంటు బిల్లు వచ్చిన 15 రోజులలోపు బిల్లు కట్టేవారమని, ఇక నుండి బిల్లు ముందుగానే చెల్లించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ప్రతీ ప్రాంతంలోను స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తామని సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మీ, దారపురెడ్డి కృష్ణ, నెక్కల నరసింహామూర్తి, కూనిరెడ్డి అప్పన్న, గూనురు రమణ, దారపురెడ్డి క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మండలంలో జె.కొత్తూరు గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారంరావడంతో సోమవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈదాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.11,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసామన్నారు. మండల గ్రామాల్లో ఎవరైనా జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# ఇక హెల్మెట్ తప్పనిసరి..

## - సిఐ టీ.గణేష్



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ సూచనలు మేరకు ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.గణేష్ ఎస్ఐలు హరిబాబు మరియు క్రాంతి కుమార్ వారి సిబ్బందితో కలసి ధవళేశ్వరం బ్యారేజ్ సెంటర్ వద్ద డ్రైవ్ నిర్వహించి మోటార్ సైకిల్ నడుపు వారికి హెల్మెట్ యొక్క ఉపయోగం గూర్చి క్షుణ్ణంగా తెలియ చేసారు. హెల్మెట్ లేనివారికి హెల్మెట్‌ను కొనిపించి వారిలో హెల్మెట్ ఉపయోగించుట వల్ల కలుగు ప్రయోజనాలను వివరించి వారిలో అవేర్నెస్ కల్పించి నారు ఇకపై మోటార్ సైకిల్ నడుపు వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరుకొని పోలీసులకు సహకరించవలసిందిగా కోరినారు. ఈ డ్రైవ్‌లో హెల్మెట్ ఉపయోగించిన వారిని ఇన్స్పెక్టర్ టి.గణేష్ ప్రత్యేకంగా అభినందించారు.